# రజతోత్సవ సభకు ఏర్పాట్లు అదుర్స్





**-దేశ రాజకీయ చిత్రపటంలో చారిత్రాత్మకం కానున్న వరంగల్ సభ**

**-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఈనెల 27న వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభ భారతదేశ రాజకీయ చిత్రపటంలో చారిత్రాత్మకం కానుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం వనపర్తి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి మరికొందరితో కలిసి సభా స్థలిని సందర్శించి ఏర్పాట్లు అదుర్స్ అన్నారు. అలాగే వివిధ జిల్లాల నుంచి వచ్చిన బిఆర్ఎస్ అగ్ర నాయకులతో కలిసి సభా ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ చేయబోయే దిశ నిర్దేశం కోసం తెలంగాణ ప్రజలే కాక యావత్ భారత ప్రజలు ఎదురుచూస్తున్నారని సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాణిక్యం, వనం రాములు, రాళ్ల కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, దిలీప్ రెడ్డి, పెబ్బేర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి, విజయ్ కుమార్, సామ్య నాయక్, శశివర్ధన్ రెడ్డి, జగత్ పల్లి కుమార్ యాదవ్, ఎల్లారెడ్డి, వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా దించుకోవాలి

**-అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



మిల్లులకు వచ్చిన వరి ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు దింపుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఖిల్లా ఘనపూర్ మండలంలోని సోలీపూర్ గ్రామ సింధు ట్రేడర్ ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం నుండి పంపించిన వరి ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు దించుకొని ట్రక్ షీట్ పై సంతకం చేసి పంపించాలని సూచించారు. అదేవిధంగా వచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సకాలంలో ఎఫ్. సి.ఐ. కి పంపించాలని సూచించారు. అనంతరం చిట్యాల మార్కెట్ యార్డు గోదాములు సందర్శించారు.



## ఉజ్వల స్టేట్ ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) ఏప్రిల్ 25**

సదాశివపేటలోని ఉజ్వల కళాశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్ %జజుజ% లో 489 మార్కులతో స్టేట్ 5%ష్ట్ర% ర్యాంకు సాధించిన ఆఫ్రా బేగం, సీనియర్ ఇంటర్ %దీూజ% లో 985 మార్కులతో టౌన్ ఫస్టు ర్యాంకు సాధించిన నేహ ఫిర్దోస్ ను, 950 మార్కులతో %వీూజ% లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన మోమినబేగంను, 939 మార్కులతో %జజుజ% లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన అక్షితను, మరియు టౌన్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులందరిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ జీవిత లక్ష్యాలకు అనుగుణంగా తమ ప్రణాళికలు ఉండాలని, తల్లిదండ్రులు యొక్క ఆశలను నెరవేర్చాలని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని విద్యార్థులకు చెప్పారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, డైరెక్టర్లు ముద్దా నాగనాథ్, రఘువర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం తనిఖీలు





**-అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చర్యలు తప్పవు**

**-కాలనీలలో కొత్త వ్యక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

**-డీఎస్పీ వెంకటేశ్వరరావు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు డిఎస్పి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు డిఎస్పి అధ్యక్షతన సీఐ కృష్ణయ్య తో పాటు 11 మంది ఎస్సై లు, 70 మంది పోలీసు కానిస్టేబుల్ లతో కలిసి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్ రూమ్స్ దగ్గర తనిఖీలు నిర్వహించి 100 ఇళ్ళను సోదాలు చేశారు. పత్రాలు సరిగా లేని నంబర్ ప్లేట్ లేని 24 ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్ కు తరలించారు. సరైన ధ్రువపత్రాలు చూపించి వాహనాలు తీసుకువెళ్లాలని యజమానులకు సూచించారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా నిషేధిత గుట్కాలు, గుడుంబా తయారీ, గంజాయి విక్రయాలు, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, కలప అక్రమ రవాణా వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి రాందాస్ తేజవత్, పట్టణ ఎస్ఐ హరిప్రసాద్, రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి ఇతర పోలీసు స్టేషన్ల ఎస్సై లు, కానిస్టేబుల్ లు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు రామదండు వల్లే కదిలి రావాలి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుంపల జమున సమ్మయ్య**

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 25:



ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరగబోయే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రామదండు వలె కదిలిచ్చి విజయవంతం చేయాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుంపల జమున సమ్మయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో శ్రీరాం సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సందర్భంగా ప్రతి పల్లెలో కార్యకర్తలు గులాబీ జెండా ఎగరవేయాలని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ఈ సభ వేదిక ద్వారా ఎండగడతామని తెలియజేశారు. అదేవిధంగా 27 వ సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

